తిరుమలగిరి : నందాపురంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

బావితరాలకు కాలుష్యం లేని వాతావరణం అందించాలి

• ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి, జూలై 12 : బావితరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని అందించాలని, అందు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, సంరక్షించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో శుక్రవారం వన మహోత్సంలో భాగంగా ఎమ్మెల్యే మొక్క నాటి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయరాములు, పార్టీ మండలాధ్యక్షుడు నరేశ్, నాయకులు సుంకరి జనార్దన్, బత్తుల శ్రీను, సరిత, జితేందర్, అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట : మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ

చింతపాలెం : మొక్క నాటుతున్న తాసీల్దార్ సురేందర్‌రెడ్డి

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

• మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్ : ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి, సంరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత జాతీయ రహదారి వెంట శుక్రవారం ఆమె మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేటలో 2లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకొని శ్మశాన వాటికలు, పార్కులతో పాటు రోడ్ల వెంట, వీధుల్లో అత్యధిక మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కో-ఆప్షన్ సభ్యులు వెంపటి సురేశ్, ఈఈ జేకేడీ ప్రసాద్, డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ వరుణ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ సీహెచ్.శివప్రసాద్, ఎఫ్ఆర్వో వసుంధర, టీఎంసీ శ్వేత, సీఓ సువర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

చింతలపాలెం : మండల కేంద్రంలోని ఉమామహేశ్వర ఆంజనేయ స్వామి ఆలయంలో ఎస్ఐ సైదిరెడ్డితో కలిసి తాసీల్దార్ సురేందర్‌రెడ్డి కలిసి మొక్క నాటారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఇంద్రారెడ్డి, నరేందర్‌రెడ్డి, సురేందర్, చంద్రయ్య, సీపీఐ నాయకులు రవి, సత్యం పాల్గొన్నారు.

మోతె : మండల పరిధిలోని భలూ తండాలో ప్రధానోపాధ్యాయుడు ముంత శ్రీనివాస్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, నగేశ్, శంకర్ నాయక్, బిచ్చు, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వన మహోత్సవంలో భాగంగా ఇంటింటికీ గ్రామ పంచాయతీ సిబ్బంది మొక్కలు పంపిణీ చేశారు.

నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలి : ఎంపీడీఓ

తిరుమలగిరి : వన నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలని ఎంపీడీఓ లాజర్ అన్నారు. మండల పరిధిలోని తొండ గ్రామంలో గల నర్సరీని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి యాకూబ్‌రెడ్డి ఉన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

పెన్‌పహాడ్, జూలై 12 : విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మండలంలోని తాసీల్దార్ కార్యాలయంతో పాటు, పీహెచ్‌సీ, జడ్పీహెచ్ఎస్, ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సమాచారం లేకుండా సెలవు పెట్టి, షిఫ్టుల వారీగా డ్యూటీలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వ్యవసాయ భూముల పట్టా మార్పిడిలో రైతులను ఇబ్బందులు పెడితే ఎంతటి వారినైనా వదిలేది లేదని రెవెన్యూ సిబ్బందికి తెలియజేశారు. సింగిరెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాలలో సమాచారం లేకుండా సెలవు పెట్టిన ఇద్దరు ఉపాధ్యాయులకు సోకాజ్ నోటీసులు జారీ చేశారు. మండల కేంద్రంలోని పాఠశాలల్లో రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీ ఆవరణలో మొక్క నాటి, మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట తాసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు, మండల వైద్యాధికారి స్రవంతి, ఎంఈఓ రవి తదితరులున్నారు.

పెన్‌పహాడ్ : పీహెచ్‌సీలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

అక్రమాలకు పాల్పడితే సస్పెండ్ చేస్తాం

• అదనపు కలెక్టర్ లత
• పాత సూర్యాపేట రేషన్ డీలర్ తొలగింపు

ఆత్మకూర్.ఎస్, జూలై 12 : అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ లత అన్నారు. మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామ రేషన్ షాపును ఆమె శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ షాపులో ఉండాల్సిన బియ్యం నిల్వల కంటే రెండు క్వింటాళ్లు అదనంగా ఉండడంతో సదరు డీలర్ ప్రభాకర్‌ను ప్రశ్నించగా సరైన సమాధానం రాకపోవడంతో అతడిని విధుల నుంచి తొలగించి 6ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి ధరణి, ప్రజావాణి దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. మండల కేంద్రంలో రోడ్లకు ఇరువైపులా నాటుతున్న మొక్కలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగేశ్వరశర్మ, తాసీల్దార్ వినోద్‌కుమార్, ఎంపీడీఓ హసీం, ఏఓ దివ్య, డిప్యూటీ తాసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీఓ సంజీవ, ఏపీఓ ఈశ్వర్ ఉన్నారు.

ఇదిలా ఉండగా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు తాసీల్దార్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఆర్ఐ రమేశ్ రేషన్ షాపును పరిశీలించి డీలర్‌ను విధుల నుంచి తొలగించారు. పక్క గ్రామ రేషన్ డీలర్‌కు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించినట్లు తాసీల్దార్ పేర్కొన్నారు.

ఆత్మకూర్. ఎస్ : పాత సూర్యాపేటలో రేషన్ షాపులో రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లత

డీలర్లు రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే పీడీ యాక్ట్ : ఆర్డీఓ

కోదాడ రూరల్ : డీలర్లు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని ఆర్డీఓ సూర్యనారాయణ హెచ్చరించారు. పట్టణంలోని 1, 53 నంబర్ రేషన్ దుకాణాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. కాంటా, బియ్యం బస్తాలతో పాటు, రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట డీటీ అనిల్‌బాబు, రెవెన్యూ అధికారులున్నారు.

గరిడేపల్లి/హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురం, గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెంలోని రేషన్ దుకాణాలను శుక్రవారం హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు తనిఖీ చేశారు. రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే క్రిమినల్ కేసులు ఉంటాయని చెప్పారు. ఇకపై అధికారుల తనిఖీలు ఉంటాయన్నారు. ఈయన వెంట డీటీసీఎస్ రాజశేఖర్, హుజూర్‌నగర్ ఆర్ఐ సూర్యానారాయణ ఉన్నారు.

చిలుకూరు : మండలంలోని పలు గ్రామాల్లోని రేషన్ దుకాణాలను తాసీల్దార్ ధ్రువకుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి డీలర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు మంత్రిప్రగడ సీతారామచంద్రరావు, మంజుల, డీలర్లు ఉన్నారు.

కోదాడ రూరల్ : 53వ నంబర్ రేషన్ షాపులో బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యానారాయణ

గరిడేపల్లి : రాయినిగూడెంలో రేషన్ దుకాణాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

నేరేడుచర్ల : పెంచికల్‌దిన్నె గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్

భూ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

• సీనియర్, జూనియర్ కోర్టు న్యాయమూర్తులు

నేరేడుచర్ల, జూలై 12 : భూ సమస్యలను ప్రశాంత వాతావరణంలో, సామరస్యంగా పరిష్కరించుకోవాలని, తమ హక్కులకు భంగం వాటిల్లినప్పుడు కోర్టులను ఆశ్రయించాలని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో మండల న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమ పథకాలపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారానికి చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ 1975 సంవత్సరానికి ముందు పొందిన అసైన్మెంట్ భూమి అమ్ముకునే అవకాశం ఉందని, దాని తర్వాత ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములను కొనుగోలు చేస్తే ఆరు నెలలు జైలు శిక్ష ఉంటుందన్నారు. ఇండ్ల స్థలాల అసైన్డ్ భూములను 20 సంవత్సరాల తర్వాత అమ్ముకోవచ్చన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇప్పటి వరకు 60 లక్షల ఏకరాల అసైన్డ్ భూమి పంపిణీ జరిగిందని, ఇది దేశంలో 28 శాతం అని పేర్కొన్నారు. న్యాయవాదులు భూక్యా నగేశ్ వాల్టా చట్టం గురించి, బార్ అసిసియేషన్ జాయింట్ సెక్రెటరీ సుంక ప్రదీప్తి పంటల బీమా గురించి అవగాహన కల్పించారు. రిటైర్డ్ న్యాయవాది కాల్వ శ్రీనివాస్ రావు, న్యాయవాదులు సుంకరి క్రాంతికుమార్, సైదా హుస్సేన్ పలు చట్టాల గురించి రైతులకు తెలియజేశారు. అనంతరం మాతరం యూత్ ఆధ్వర్యంలో న్యాయమూర్తులను సన్మానించారు. ఈ సదస్సుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల వీరయ్య అధ్యక్షత వహించగా నేరేడుచర్ల తాసీల్దార్ సురిగి సైదులు, పాలకవీడు ఎస్ఐ లక్ష్మీనర్సయ్య, న్యాయవాదులు మాధవరెడ్డి, వెంకటరమణారెడ్డి, ఆర్ఐ నర్సయ్య, గ్రామ కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాస్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్ శ్రీనివాస్ తదితరులున్నారు.

సమయ పాలన పాటించని అధికారులకు మెమోలు

కోదాడ రూరల్, జూలై 12 : అధికారులు సమయపాలన పాటించాలని జడ్పీ సీఈఓ వీవీ అప్పారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:35 దాటినా అధికారులు విధులకు రాకపోవడంతో ఆఫీస్ మొత్తం ఖాళీగా దర్శనమివ్వడంపై నమస్తే తెలంగాణ పత్రికలో 'విధులకు సమయానికి రాని అధికారులు' శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన జడ్పీ సీఈఓ శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సమయపాలన పాటించని అధికారులకు మెమోలు ఇచ్చారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ఎంపీడీఓ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ అప్పారావు

అభివృద్ధిని జీర్ణించుకోలేకే ఎమ్మెల్యే సామేల్‌పై ఆరోపణలు : రాంబాబు

అర్వపల్లి, జూలై 12 : ఎమ్మెల్యే మందుల సామేల్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి జీర్ణించుకోలేక కొంతమంది కావాలనే బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి వ్యతిరేక శక్తుల ఆగడాలను తిప్పి కొడుతామని తెలంగాణ స్టూడెంట్స్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రింగు రాంబాబు అన్నారు. మండలంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానంలో వేరే నాయకుల పెత్తనమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేపై ఇక నుంచి ఎలాంటి వ్యాఖ్యలు చేసినా ఊరుకునేది లేదని, అవసరమైతే సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు మస్తాన్, జిల్లా నాయకులు నరసింహ, జానీయాదవ్, శంకర్, నాని పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : యాదగిరి

సూర్యాపేట అర్బన్, జూలై 12 : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాదరబోయిన యాదగిరి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. హామీల అమలు కోసం ఈ నెల 15 నుంచి 20 వరకు మండల కేంద్రాల్లోని ముదిరాజ్ సంఘం నాయకులు అధికారులకు వినతి పత్రాలు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఈదుల యాదరగి, యామిని వీరయ్య, ఆకుల లవకుశ, సారగండ్ల కోటయ్య, సురేశ్, వెంకటమ్మ, పిట్టల శంకర్, వీరభద్రం, నర్సయ్య, బుచ్చిబాబు, కోలా కరుణాకర్, సైదులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

• మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

నేరేడుచర్ల / చిలుకూరు / సూర్యాపేట రూరల్/ నూతనకల్, జూలై 12 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కమిషనర్ ఎడవల్లి వెంకట్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో శుక్రవారం డ్రైడే - ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, షహనాజ్, బాష, తాళ్లూరి సాయిరాం, కొదమగుండ్ల సరిత, బాణోతు లలిత, నూకల సుగుణమ్మ, వార్డు అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

చిలుకూరు మండలంలోని సీతారాంపురంలో ఎంపీడీఓ గిరిబాబు పారిశుధ్య పనులు చేపట్టి, నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అవినాశ్‌రెడ్డి, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ బాలూనాయక్ ఆధ్వర్యంలో ముళ్ల చెట్లు, పొదలను తొలగించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రహిమొద్దీన్, హెడ్ కానిస్టేబుళ్లు బాబు, సుదర్శన్, సిబ్బంది శోభన్‌బాబు, చైతన్య, వెంకటేశ్వర్లు, సతీశ్, ఉపేందర్‌రావు, అంజయ్య, వెంకట్‌రెడ్డి, మురళి, వెంకటస్వామి పాల్గొన్నారు. నూతనకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి ఆశ్రితారెడ్డి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు తారమ్మ, మాణిక్యమ్మ, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, అనుముల రవీందర్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

నేరేడుచర్ల : 11వ వార్డులో డ్రమ్ములో నిల్వ నీటిని తొలగిస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్, కమిషనర్ అశోక్‌రెడ్డి

ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి

సూర్యాపేట టౌన్, జూలై 12 : జిల్లా కేంద్రంలోని కుసుమవారి గూడెం చౌరస్తాలో శుక్రవారం ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందాడు. ఎస్ఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండలం కల్వెలపాలెం గ్రామానికి చెందిన వెంకన్న ట్రాక్టర్ రిపేర్ ఉండడంతో చేయించడానికి సూర్యాపేటకు బయల్దేరాడు. నాగళ్లతో ఉన్న ట్రాక్టర్ నడుపుకుంటూ వస్తుండగా కుసుమవారి గూడెం సమీపంలోకి రాగానే రోడ్డుపై ఉన్న గుంతలోకి దిగి అదుపుతప్పి పల్టీ కొట్టింది. ట్రాక్టర్ మీద పడడంతో వెంకన్న అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బైక్ ఢీకొని వ్యక్తి...

ఆత్మకూర్.ఎస్, జూలై 12 : మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్‌లో గుర్తు తెలియని వాహనం ఢీకొని శుక్రవారం వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పిడమర్తి ఎల్లయ్య(68) ఇంటి నుంచి గేదెను మేపడానికి తీసుకెళ్తున్నాడు. స్థానిక చర్చి సమీపంలోకి రాగానే కోటపహాడ్ నుంచి ఆత్మకూర్.ఎస్ వైపు వస్తున్న ద్విచక్ర వాహనం ఎదురుగా వచ్చి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మైక్‌పై ఇద్దరు వ్యక్తులు ప్రయాణిస్తున్నారని, ఆపే ప్రయత్నం చేసినా.. వేగంగా వెళ్లిపోయారని గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

పాలకవీడు, జూలై 12 : పాలకవీడు మండలం కోమటికుంట గ్రామంలో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్ఐ లక్ష్మీ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటకు చెందిన షాబుద్దీన్ జాన్ పహాడ్‌లో కందూరుకు సూర్యాపేట నుంచి నేరేడుచర్ల మీదుగా ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. కోమటికుంట గ్రామం వద్దకు రాగానే జాన్‌పహాడ్ నుంచి నేరేడుచర్లకు వస్తున్న లారీ షాబుద్దీన్ బైక్‌ను ఢీ కొట్టింది. క్షతగాత్రుడిని స్థానికులు చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లక్ష్మీ నరసింహమూర్తికి ఘననివాళి

మఠంపల్లి, జూలై 12 : మండల కేంద్రానికి చెందిన కవి, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడు సోమయాజుల లక్ష్మీనరసింహమూర్తి 15 రోజుల క్రితం మృతి చెందగా స్థానిక వీఆర్ఎల్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం సంతాపసభ నిర్వహించారు. పలువురు ప్రముఖులు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్య వైశ్య సంఘం జిల్లా నాయకుడు కండె వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ఆదూరి కిశోర్‌రెడ్డి, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ఆర్థికసాయం

నేరేడుచర్ల, జూలై 12 : మండలంలోని కల్లూరు జీపీ పరిధిలోని లాల్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన పేద విద్యార్థి శనగాని వంశీకి క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ రూ.20వేలు ఆర్థికసాయం మంజూరు చేసింది. పెంచికల్‌దిన్నె న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు జిట్టా శ్యాంకుమార్, మారుతి ప్రసాద్ ఆ నగదును శుక్రవారం విద్యార్థికి అందించారు. కార్యక్రమంలో క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరి సుంకర ప్రదీప్తి తదితరులున్నారు.

గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలి : లక్ష్మి

నేరేడుచర్ల, జూలై 12 : ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా కల్యాణలక్ష్మి, మహాలక్ష్మి పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పీఓడబ్ల్యూ డివిజన్ అధ్యక్షురాలు లక్ష్మి అన్నారు. స్థానిక పీఓడబ్ల్యూ సంఘం మహిళా నాయకులతో కలిసి శుక్రవారం ఆమె మండల కేంద్రంలో మాట్లాడారు. పీఓడబ్ల్యూ ప్రధాన కార్యదర్శి పావని, కోశాధికారి శ్యామల, సత్తెమ్మ, మౌలాబి ఉన్నారు.

ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం : సీపీఐ

గరిడేపల్లి, జూలై 12 : ఉద్యమాలతోనే ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాల ద్వారానే దేశంలో అనేక హక్కులను సాధించగలిగామని గుర్తు చేశారు. అతి కష్టం మీద మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నాయకులు పార్టీ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, నాయకులు కంబాల శ్రీనివాస్, త్రిపురం సుధాకర్‌రెడ్డి, ఎడ్ల అంజిరెడ్డి, అప్పయ్య, శ్రీనివాస్, వెంకన్న, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

నాగారం / అర్వపల్లి/అనంతగిరి, జూన్ 12 : నాగారం మండలంలోని పసునూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను డీఈఓ అశోక్, ఎంపీడీఓ దారా శ్రీనివాస్, ఎంఈఓ బాలూ నాయక్ శుక్రవారం సన్మానించారు. అర్వపల్లి మండలంలోని అడివెంల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు తలిశెట్టి కరుణాకర్‌ను డీఈఓ అశోక్ సన్మానించారు. అనంతగిరి మండలంలోని వాయిలసింగారం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు భావాసింగ్, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శేఖర్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్, జూలై 12 : ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నంబర్ ప్లేట్ లేని 29 వాహనాలను సీజ్ చేశారు. అదేవిధంగా పట్టణంలోని ఆంజనేయ కిరాణ దుకాణంలో రూ.1400 విలువ గల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ముత్తయ్య పేర్కొన్నారు.

సూర్యాపేటలో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

నంబర్ ప్లేట్ లేని బైక్‌లు సీజ్

సూర్యాపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో తనిఖీల్లో భాగంగా శుక్రవారం నంబర్ ప్లేట్ లేని 70 బైక్‌లను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. నంబర్ ప్లేట్ లేకుంటే రోడ్డు ప్రమాదాలు, చోరీలు జరిగినప్పుడు ఇబ్బందులు ఎదురవుతాయని ఎస్ఐ పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నంబర్ ప్లేట్ అమర్చిన తరువాతే బైక్‌లను తిరిగి అప్పగిస్తామని చెప్పారు.

పిల్లలమర్రి శివాలయాల్లో ప్రత్యేక పూజలు

సూర్యాపేట రూరల్, జూలై 12 : పట్టణ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో శుక్రవారం కుమార షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగేంద్రుడికి విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు పంచామృతాలతో అభిషేకం చేసి, సర్ప సూక్త మంత్రం జపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు

తిరుమలగిరి, జూలై 12 : మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యాసంవత్సరానికి గాను ఆరో తరగతిలో 8, ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీ గ్రూప్‌లో 10 ఖాళీల భర్తీకి స్పాట్ అడ్మిషన్లను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వేముల బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బొడ్రాయిబజార్, జూలై 12 : సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సూర్యాపేట టౌన్-2 ఏఈ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి 11గంటల వరకు అంతరాయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

జమాయిల్ మొక్కలు నాటుతున్న ఆగ్రో సంస్థ ప్రతినిధులు, రైతులు

జమాయిల్ సాగుతో కచ్చితమైన ఆదాయం : నాగరాజు

మోతె, జూలై 12 : ఆగ్రో మోడల్ పద్ధతిలో జమాయిల్ సాగు చేయడం వల్ల కచ్చితమైన ఆదాయాన్ని పొంద వచ్చునని గ్రీన్ క్రాస్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ తండు నాగరాజు అన్నారు. ఐటీసీ సంస్థ ఆధ్వర్యంలో బంగారు భవిష్యత్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా మండలంలోని రాఘవాపురం గ్రామంలో శుక్రవారం జామాయిల్ ప్లాంటేషన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు అవకాశాన్ని ఉపయోగించుకుని ఆగ్రో మోడల్ పద్ధతిలో సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్రాస్ సంస్థ ఆగ్రానమిస్ట్ రాంబాబు, కమ్యూనిటీ ఆర్గనైజర్ భూక్యా వెంకన్ననాయక్, రైతులు, కందిబండ రామయ్య, కట్ట రాంరెడ్డి, భయ్య సత్యం, మండల వెంకన్న, చంద్రయ్య పాల్గొన్నారు.

సేవాశ్రమంలో అన్నదానం

కోదాడ రూరల్, జూలై 12 : స్థానిక అశోక్‌నగర్‌లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల సేవాశ్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల తన కుమార్తె రవళి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు శుక్రవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు జగన్, నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I , Kongara Srinivasulu (old name) R/o Flat No.21, Madhurapuri Colony, Road No.02, Opp Julakanti Indra Reddy Function Hall, Sagar Road, Nalgonda ,Telangana. changed my name as Kongari Srinivasulu (New name) C/o Kongari Pedda Lachaiah.

TOURS & TRAVELS
★మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: 23 జూలై 2024న మ. 12.30గం. నుండి మ. 3.30గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	నకిరేకల్ TG	xxxxxxxxxxxxx5722	కట్ల అపర్ణ	137733	16 జనవరి 24	30	28.6
2	నకిరేకల్ TG	xxxxxxxxxxxxx9984	మెరుగు మహేష్	128000	07 జూన్ 24	30.1	28.6
3	నకిరేకల్ TG	xxxxxxxxxxxxx0746	వేముల గోపి	57069	26 జూన్ 24	12.1	12.05
4	సూర్యాపేట	xxxxxxxxxxxxx5024	చెరుకుపల్లి చిన్న మల్లయ్య	59842	22 జూన్ 24	15	14
5	భువనగిరి TG	xxxxxxxxxxx4228	పూసా నాగార్జున	105145.36	07 జూన్ 24	31.3	28
6	మిర్యాలగూడ	xxxxxxxxxxx0213	తోట శ్రీనివాస్	275987.8	07 జూన్ 24	66.22	50.97

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.
అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్